



మొక్కల పెంపకానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా "బీట్ ది హీట్" అంశంపై ఈనెల 17 వ తేదీ శనివారం జరిగే కార్యక్రమాలలో మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యం కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు. "స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమ నిర్వహణపై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఈ.ఈ లు శేషగిరి రావు, రహంతు జానీ, శ్రీనివాసులు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, డి.ఈ లు, ఏ.ఈ లు, సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న కమిషనర్ నందన్

పేదల టిడ్కో ఇళ్లకు గ్రహణం..!

రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు కూడు...గూడు...గుడ్డ అంటూ ఎన్నో పథకాలు ప్రకటిస్తూనే ఉన్నారు..ఒక్కో ప్రభుత్వం ఒక్కో పథకం అమలు చేస్తుంది... ఇది నిరుపేదలకు పూర్తి స్థాయిలో సాయం చేయడం లేదు..ఆ పార్టీ అధికారంలో ఉంటే ఆ నాయకులు, కార్యకర్తల హవానే సాగుతోంది. గతంలో తెలుగుదేశం 2014-19 కాలంలో ప్రభుత్వం అపార్ట్‌మెంట్స్ నిర్మాణం చేసింది.ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సుమారు 70వేల ఇళ్లకు శ్రీకారం చుట్టారు. సగం పూర్తి చేశారు. చివరిలో ఇళ్లు అప్పగించకుండానే కొత్త ప్రభుత్వం వచ్చింది. జగనన్న కాలనీల పేరుతో భూమి ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని ప్రారంభించి సగం చేశారు.. అవి సంతృప్తిగానే మిగిలిపోయాయి...ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్లీ పేదలకు ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణం పేరుతో ముందుకొచ్చింది...ఎన్టీఆర్ హౌసింగ్ ఇవ్వలేదు...జగనన్నకాలనీలు పూర్తి కాలేదు. పేదల ఇంటి కల కాగితాలకే పరిమితమయ్యాయి. పదేళ్ల నుంచి పేదలకు అడ్డంకులు తప్పడం లేదు..

- ◆కాగితాల్లో ఇళ్లు..కళ్లలో కడగళ్లు
- ◆పదేళ్ల నుంచి అడ్డంకులు
- ◆ఇంటి స్థలాల పేరుతో ఆహ్వానం
- ◆ఏం చేయాలో..ఎవరికి చెప్పుకోవాలో..



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేదలకు సొంత ఇంటి పేరుతో ప్రభుత్వాలు ఆటలాడుతున్నాయి. ఒక్కో ప్రభుత్వం ఒక్కో రకం విధానాలు అమలు చేస్తున్నాయి. ఒకప్పుడు సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ప్రభుత్వం గృహనిర్మాణం కోసం నిధులు ఇచ్చేది. అప్పట్లో పెద్ద ఎత్తున పేదలు ఇళ్ల నిర్మాణం జరిగింది. ఇందులో కొంత అవినీతి చోటు చేసుకుంది. 2014-19 చంద్రబాబునాయుడు ప్రభుత్వం వాస్తవితంగా పెద్ద ఎత్తున ఎన్టీఆర్ హౌసింగ్ పేరుతో అపార్ట్‌మెంట్ నిర్మాణం చేశారు. వెంకటేశ్వరపురం, అల్లీపురం, కల్లూరుపల్లితోపాటు కావలి, ఆత్మకూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, గూడూరు పట్టణాల్లో పెద్ద ఎత్తున నిర్మాణాలు చేసింది. సింగిల్, డబుల్ బెడ్‌రూముల పేరుతో నిర్మాణాలు చేశారు. ఇందులో లబ్ధిదారుల వాటా కింద జిల్లాలో సుమారు రూ. 100 కోట్లు ప్రభుత్వం సేకరించింది. పేద ప్రజలు సొంత ఇళ్లు వస్తుందనే ఆశతో అప్పులు చేసి ప్రభుత్వానికి డబ్బు చెల్లించారు.కొంత భాగం బ్యాంకుల నుంచి రుణం తీసుకున్నారు. 2019 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంకటేశ్వరపురం కాలనీలోని ఎన్టీఆర్ హౌసింగ్‌కు ప్రారంభించారు. పేదలు తాళాలు అప్పగించారు. తమకు ఇళ్లు వచ్చిందని సంబరపడిపోయారు. ఆ ఎన్నికల్లో టిడిపి ఓటమి తరువాత వైసిపి అధికారంలోకి వచ్చింది. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్లను రద్దు చేశారు. రంగులు మార్చారు. ఐదేళ్ల వడ్డీలు కట్టుకుంటూ కాలం గడిపారు. బ్యాంకర్ల నుంచి ఒత్తిడి ఎదుర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో 9 అంకణాలు, పట్టణ ప్రాంతాల్లో 6 అంకణాలు పేదలకు పంపిణీ చేశారు. ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కొన్ని చోట్ల విజయవంతం కాగా, అనేక చోట్ల పునాదులకే పరిమితమయ్యాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎన్టీఆర్ హౌసింగ్‌లోనూ, జగనన్న కాలనీలోనూ పేదలకు ఇళ్లు ఇచ్చినట్లు రికార్డులున్నాయి. ఇందులో 80 శాతం ప్రజలకు అందలేదు. ఇంకా అద్దెఇళ్లల్లోనే ఉంటున్నారు. సొంతింటి కల కలగానే మిగిలి ఉంది. ఎన్టీఆర్ ఇళ్లకు పదేళ్ళ కాలం చెల్లిపోయింది. జగనన్న కాలనీల్లో ఇళ్లు పూర్తి కాలేదు. మౌలిక సదుపాయాలు లేవు. ఇలాంటి సమయంలో పేద ప్రజల పరిస్థితి అటు, ఇటు కాకుండా పోయింది.

మళ్లీ ఇంటి స్థలం కోసం దరఖాస్తులకు ఆహ్వానం

ఇన్నేళ్లయినా దిక్కులేదు. ఇప్పుడు మళ్లీ ప్రభుత్వం కొత్త ఇంటి స్థలాల కోసం ఆహ్వానం పలుకుతోంది. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి ,ఇల్లు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఈ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో 9 అంకణాలు, నగర, పట్టణ ప్రాంతాల్లో 6 అంకణాలు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు పొందిన వారికి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, పట్టణ ప్రాంతాల్లో టిడ్కో బేదా యుఎవిజి ఇల్లు మంజూరు చేయనున్నారు. ,గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు లేకపోతే ప్రభుత్వ భూములు సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వనున్నారు. . జీవితకాలంలో ఒక కుటుంబానికి ఒకసారి మాత్రమే ఇంటి స్థలం తీసుకో ఉండాలి. ఒకసారి స్థలం పొందినవారు మరలా పొందకుండా ఆధార్,రేషన్ కార్డు స్థలానికి లింక్ చేయనున్నారు. ఇల్లు మంజూరైన రెండు సంవత్సరాల్లో ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందన్నారు. ఇంటి స్థలం పొందాలంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డు ఉండాలి. రాష్ట్రంలో ఎక్కడ ఇల్లు, స్థలం ఉండ కూడదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇల్లు పొంది ఉండకూడదు. మెట్ట భూమి ఐదు ఎకరాలు పైగా, మాగాణి 2.5 ఎకరాల పైగా ఉన్నవారు అర్హులు కాదు. లబ్ధిదారులు వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 1221 దరఖాస్తులు, పట్టణ ప్రాంతాల్లో 417 మంది దరఖాస్తు చేసుకున్నారు. అనేక మంది అర్హులుగా ఉన్న ఎన్టీఆర్, జగనన్న కాలనీ పేరుతో రికార్డు కావడంతో తలలు పట్టుకుంటున్నారు.

ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలి

సిపిఎం రూరల్ కమిటీ డిమాండ్ - విద్యుత్ భవన్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ ఎదుట ధర్నా చేశారు. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ధర్నా అనంతరం ఎస్ఇ వి. విజయన్‌ను కలిసిన నాయకులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ప్రజలకు కలిగే ఆర్థిక ఇబ్బందులను వివరించి, ప్రజా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఆదానితో ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని, స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల నుంచి ఏడాదికి రూ. 1548 కోట్లు వసూళ్లు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎటువంటి విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ ప్రజలకు 30 శాతం తగ్గిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందన్నారు. ఆదాని సంస్థతో సెకి ఒప్పందంలో 1750 కోట్లు రూపాయలు లంచం తీసుకుని గత ప్రభుత్వం 25 సంవత్సరాలు పాటు విద్యుత్ సరఫరా చేసే ఒప్పందాన్ని ఆమోదించిందన్నారు. 1,20,000 వేల కోట్ల రూపాయలు భారం మోపి ఒప్పందాన్ని రద్దు చేస్తామని ఎన్నికల ముందు కూటమీప్రభుత్వం హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఒప్పందాన్ని కొనసాగించడం సరికాదన్నారు. రూ. 2 49 పైసలకే సోలార్ విద్యుత్ కొనే ఒప్పందాన్ని అధిక భారం అని చెప్పిన ఈ కూటమి ప్రభుత్వం యాక్సిస్ సంస్థతో యూనిట్ రూ. 4.60 అరవై పైసలు చెల్లించే ఒప్పందానికి ఆమోదముద్ర వేయడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ నివాస గహాలకు స్మార్ట్ మీటర్లుపెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని, వ్యవసాయ పంపు చెట్లకు మీటర్లు బిగించడం కొనసాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారాలు మోపే విధంగా ఉందన్నారు. వెంటనే ఈ స్మార్ట్ మీటర్లు బిగింపుని రద్దు చేయాలని ట్రూ ఆఫ్ ఛార్జీలు రద్దు చేయాలని సెకిఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కే పెంచల నరసయ్య, ఎండి అబ్దుల్ అజీజ్, కట్ట సతీష్ ,ఎస్ డి రఫీ అహ్మద్ ,సంపత్ ,ఎం సుధాకర్ ,పోతురాజు శ్రీనివాసులు, బి నాగేశ్వర్రెడ్డి ,ఆర్ వి రావు, శరత్ బాబు ,సుధీర్ ,కోటేశ్వరరావు శాఖ కార్యదర్శులు ఎస్కె నజీర్ ,కోలగట్ల సురేష్ ,జయ ప్రకాష్ , డి. రాజా ,జావీద్ కష్ణ ,లవన్ కుమార్ ,ఓబుల్ రెడ్డి ,మల్లికార్జున్రెడ్డి ,నరసింహారెడ్డి ,కె.వి శివాజీ ,వై రంగయ్య ఉన్నారు.



విద్యుత్ భవన్ ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

'పది' పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో ఈనెల 19 నుంచి ప్రారంభమయ్యే పదోతరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో పదోతరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు విధులు కేటాయించిన అధికారులందరూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా, అలాగే ప్రథమచికిత్స కేంద్రాలను ఏర్పాటుచేయాలని సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీస్ బందోబస్తు 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలెటర్లు, పరీక్షల తనిఖీ బందాలను నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ఐవో వర ప్రసాద్ రావు, మున్సిపల్, విద్యుత్, మెడికల్ అండ్ హెల్త్, పోలీసు, ఆర్ టి సి అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

వైఎస్ఆర్ నగర్ ఎరుకల వారి ఇండ్లకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో దర్గా మిట్ట విద్యుత్ భవన్ నందు ఎస్ఈ వి.విజయన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైయస్సార్ నగర్ లోని చిత్తు కాగితాలు ఏరుకొని జీవనం సాగిస్తున్న ఎరుకుల వారి ఇండ్లకు కరెంటు మీటర్లు ఇప్పటివరకు ఇవ్వకపోవడం చాలా బాధాకర మన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే వారి ఇండ్లకు కరెంటు మీటర్లు మంజూరు చేయాలని అన్నారు సిపిఎం రూరల్ కార్యదర్శి కొండ ప్రసాదు, రూరల్ కమిటీ కార్యవర్గ సభ్యులు కట్టా సతీష్ ,రూరల్ సీపీఎం నాయకులు సంపత్ కుమార్, గౌస్ పీర్, సురేష్, దశయ్య శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు స్థానికులు బుడ్డయ్య రమేష్ పెంచలయ్య ఆదిలక్ష్మి తిరుపతమ్మ భారతమ్మ పాల్గొన్నారు


ఎస్ఇకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎంఎల్ఎ ఇంటూరి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణానికి చెందిన వడ్లమూడి చెంచునారాయణ మనవడు అన్నూ కౌశిక్ నరసింహ ఇటీవల జరిగిన యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అఖిల భారత స్థాయిలో 225వ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం వడ్లమూడి చెంచు నారాయణ నివాసానికి వెళ్లి అన్నూ కౌశిక్ నరసింహకు శుభాకాంక్షలు తెలిపారు. కౌశిక్ నరసింహను ఎమ్మెల్యే శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ అన్ను కౌశిక్ నరసింహ ఇంతటి గొప్ప విజయానికి కారణమైన తల్లితండ్రులకు అభినందనలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, కందుకూరు పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ రఫీ ,వడ్డెళ్ళ రవిచంద్ర, గుర్రం అల్లూరయ్య, చీదెళ్ల వేణు, వలేటి వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, గుమ్మ శివ, కోట కిషోర్ ఉన్నారు.


అన్నూ కౌశిక్ నరసింహను అభినందిస్తున్న ఇంటూరి

పేదలకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యురాలు పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే కొంత మంది పేదలకు చెప్పులు పంపిణీ చేశారు. నిరాశ్రయులకు,యాచకులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సొసైటీ కందుకూరు అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, సభ్యులు గుర్రం చిన్న అల్లూరయ్య పాల్గొన్నారు.

ఎయిర్ ట్రావెల్స్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని కనిగిరి రోడ్డులోని కేశినేని రమేష్ ఆహ్వానం మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన రమేష్ ఎయిర్ ట్రావెల్స్‌ను గురువారం ఉదయం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ం దినదినాభివద్ధి చెందుతూ ప్రజల మన్ననలు పొందాలని, ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు. ఎంఎల్ఏను సత్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మేడా మల్లికార్జున, నల్లబోతుల మురళి, అత్తోట మధుబాబు ఉన్నారు.



ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవలు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలో ఒక వివాహ మహోత్సవ కార్యక్రమంలో ఆహారం మిగలగా ఆ ఆహారాన్ని వధా చేయకూడదు అని మంచి సహదయమైన ఆలోచనతో ఐఎఫ్సి ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు. ఫౌండేషన్ వారు వెళ్లి ఆహారాన్ని సేకరించి ఊరి బయట నివాసం ఉండే పేదవారికి ఆహారాన్ని పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ ,షంషుద్దీన్,రమణయ్య పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించండి..

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 23వ డివిజన్ ప్రాంతంలో మంచినీటి సమస్య తీవ్రతరంగా ఉందని, తక్షణమే అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతూ స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు వినతిపత్రం అందజేశారు.రూరల్ నియోజకవర్గం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రి నారాయణ దృష్టికి స్థానిక సిపిఎం శాఖ సభ్యులు తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఒంగోలు సుధీరు మాట్లాడుతూ గడిచిన మూడు నెలలుగా ఈ ప్రాంత ప్రజలు మంచినీటి సమస్యను పరిష్కారించాలని కోరుతూ సచివాలయం ఎదుట, మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలు చేసి సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలన్నారు. పార్టీ సభ్యులు బి.మురళీమోహన్, డి.చిన్నయ్య, నాయకులు సుధా కర్, మురళీ , మురళీకృష్ణ స్థానికులు పాల్గొన్నారు.


మంత్రి నారాయణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సార్వత్రిక సమ్మెకు సంఘీభావం

గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 20న సిఐటియు ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్తి సమ్మెకు గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం సంఘీభావం తెలిపింది. గురువారం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (వి. ఆర్. ఏ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం సిఐటి యు జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా విఆర్ఎల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కే. పెంచల నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. లచ్చయ్య మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఒక్క రూపాయి వేతనం కూడా విఆర్ఎలకు పెరగలేదన్నారు. అనేక దఫాలుగా ప్రభుత్వాలకి మొరపెట్టుకున్న, వారసులుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించడం గాని, అర్హులైనటువంటి వారికి ప్రమోషన్స్ కల్పించే విషయం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పేస్కేల అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అన్ని మండలాల లో వీఆర్ఏల పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఓబులేసు, వెంకటసుబ్బయ్య, బలరాం, బుచ్చయ్య, శశి కుమార్, సుమన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఘనంగా 'బుర్రా' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - లింగసముద్రం :కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్.జ బుర్రా మధుసూదన్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. లింగసముద్రంలోని వైసిపి మండల కార్యాలయంలో వైసిపి మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ ఏర్పాటు చేశారు. ఈ కేక్ ను మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య కట్ చేసి బుర్రా మధుసూదన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పులిహార పంపిణీ చేశారు. మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ,మాలకొండరాయునిపాలెం సర్పంచ్ వంటేల శ్రీనివాసులు, వైసిపి కార్మిక వర్గ నియోజ కవర్గ అధ్యక్షులు మట్టే వేణుగోపాల్, వైసిపి నాయకులు చీమల శ్రీనివాసులు యాదవ్, ఉట్లపల్లి శ్రీనివాసులు,మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ షరీఫ్,కొండ్రెడ్డి మాల్యాద్రి,గారపాటి మహేంద్ర,కల్లగుంట ప్రసాద్ ఉన్నారు.


లింగసముద్రంలో..

ప్రజాశక్తి -గుడ్లూరు : కందుకూరు నియోజ కవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహం దగ్గర ఈ వేడుకలు జరిగాయి. వైసిపి గుడ్లూరు మండలం అధ్యక్షులు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు వాటిని విస్మరించారన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం భారీ కేక్ కట్ చేశారు. అనంతరం బుర్రా మధుసూదన్ యాదవ్‌కి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.



కందుకూరులోటి..



భ.ని.కా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని తడికల బజార్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటిని 17 మంది సభ్యులతో నగర కమిటీ నాయకులు ఏర్పాటు చేశారు. గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించి అనంతరం నూతన కమిటీ ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేశారు. అనంతరం భవన నిర్మాణ సంఘం నగర కమిటీ కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, అధ్యక్షులు ఆవుల పెంచలయ్యలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అందరూ ఐక్యంగా నిలిచి ప్రభుత్వంతో పోరాటం చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ క్రమంలో ఈ నెల 20వ తేదిన సిఐటియు ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ ఉపాధ్యక్షులు ఎం.చిరంజీవి, సహాయ కార్యదర్శి జె.చిరంజీవి, ఎస్కె సమీవుల్లా, 6వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి చెంగయ్య, నగర కమిటీ సభ్యులు మల్లికార్జున,కోనయ్య, వెంకట్రావు, పి.శ్రీనయ్య,సుధాకర్ పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు.


విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎంఎల్ఎ ఇంటూరి

లోకేష్‌ను కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు

ఇటీవల హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించేందుకు గురువారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం, అమ్మనబోలు వచ్చిన విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు. హెలిప్యాడ్ వద్ద జిల్లా మంత్రులు, సహచర శాసనసభ్యులతో ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

హైస్కూల్ అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు :నగరంలోని నిరుపేద విద్యార్థుల కోసం వి ఆర్ హైస్కూల్ ను కార్పొరేట్ తరహా వసతులతో రాష్ట్రం లోనే ఒక బెస్ట్ స్కూల్ గా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం నగరంలోని వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. తొలగించిన భవనాల స్థానం లో ప్లే గ్రౌండ్ ఏర్పాటుపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ ,మున్సిపల్ కమిషనర్ నందన్ ఉన్నారు.

ఘనంగా పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -నెల్లూరు :ఎపి గ్రంధాలయ పునర్వికాస వేదిక, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు సాయంత్రం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో గ్రంధాలయ విజ్ఞానం వ్యాస సంకలనం ఆవిష్కరణ నిర్వహించారు. ంయుక్త కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ పుస్తకం ఆవిష్కరించి తొలిప్రతి కేంద్ర గ్రంధాలయం కార్యదర్శి కె కుమారరాజకు అందజేశారు.పునర్వికాస వేదిక జిల్లా సభ్యులు ఐనకోట రవికుమార్, యర్రబత్తిన మునీంద్ర పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు

ప్రజాశక్తి -నెల్లూరు :అందరికీ ఇళ్లు పథకంలో పేదలు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు నోడల్ అధికారి కొల్లాబతుల కార్తీక్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి ,ఇల్లు నిర్మించాలని నిర్ణయం తీసుకుందన్నారు .ఈ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు , నగర, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు

గ్యాస్ డీలర్లకు అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు : ప్రపంచ మెట్రాలజీ దినోత్సవాన్ని పురస్కరించుకుని, మే వారోత్సవాలు లీగల్ మెట్రాలజీ శాఖ స్థాపనకు 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లాలోని ఎల్పిజి గ్యాస్ డీలర్లతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం గురువారం నగరంలో నిర్వహించారు.అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్. ఈశ్వర రావు , లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ షేక్ రియాజ్ అహ్మద్ పాల్గొన్నారు. లీగల్ మెట్రాలజీ జోన్ డిప్యూటీ కంట్రోలర్ కె. ఇస్సాక్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు

నీటి వినియోగంపై చర్చ

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అల్లీపురం, జనార్దన్ రెడ్డి కాలనీ మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేయబడిన నీటి వినియోగానికి నూతన ప్రతిపాదనలనుచేస్తున్నామని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఆ సెట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు కమిషనర్‌ను ఆయన చాంబర్లో గురువారం కలుసుకొని ప్రతిపాదనలపై చర్చించారు. కష్ణపట్నం పోర్టు, జెన్కో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుంచి సరఫరా చేసేందుకు సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించారని కమిషనర్ తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, సంస్థ డొమైన్ హెడ్స్ రాజేష్ బాబు, సుధీష్, మేనేజర్ కష్ణ చైతన్య పాల్గొన్నారు.

పక్షుల దాహార్తి తీర్చేందుకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

తీవ్రమైన వేసవి కాలపు నీటి ఎద్దడిని దష్టిలో ఉంచుకొని నగరపాలక సంస్థ పరిధిలోని పశుపక్షాదులకు తాగునీటిని అందించాలన్న ఉద్దేశ్యంతో కమిషనర్ వై.ఓ నందన్ ఓ నిర్ణయం తీసుకున్నారు. నగరంలోని మహాత్మా గాంధీ నగర్, జి.ఎన్.టి రోడ్డు, జర్నలిస్టు కాలనీ తదితర ప్రాంతాలలో రోడ్ల పక్కన, డివైడర్లకు మధ్యన సిమెంటు తొట్లను ఏర్పాటు చేసి వీధి జంతువులు, పక్షులకు దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛమైన తాగునీటిని ఏర్పాటు చేశారు. క్రమం తప్పకుండా తాగునీటి తొట్టెలను శుభ్రం చేసి స్వచ్ఛమైన నీటిని ప్రతిరోజు అందించాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు.

18న 'అమరజీవి' జయంతి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ఈనెల 18న ఉదయం 10 గంటలకు స్టోన్ హౌస్ పేటలోని ఎస్ బి ఎస్ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటన లోతెలిపారు. 18 వ తేదీ నగరంలో జరిగే జయంతి ఉత్సవంలో అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.



ఘటన స్థలంలో పరిశీలిస్తున్న పోలీసులు

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం మండలం ఇసుకపాలెం పంచాయతీ గోపాలపురం గ్రామంలో బుధవారం రాత్రి దారుణ హత్య ఘటన చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన సోము మల్లికార్జునరెడ్డి తను వ్యవసాయం సాగు చేస్తున్న పొలంలోనే దారుణ హత్యకు గురై విగత జీవుడుగా పడి ఉన్న సంఘటన వెలుగు చూసింది. కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి కథనం మేరకు... గోపాలపురం గ్రామానికి చెందిన మల్లికార్జున రెడ్డి పొలం పనుల నిమిత్తం బుధవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లినట్లు తెలిపారు. ఎంతో సమయం గడిచిన తన భర్త ఇంటికి రాకపోవడంతో మల్లికార్జున రెడ్డి భార్య తమ పొలం వద్దకు వెళ్లి చూడగా ఆమె భర్త రక్తపు మడుగులో పడి ఉన్న దృశ్యాన్ని చూసి పెద్దగా రోదించింది. ఈ విషయం గ్రామస్తులకు తెలపగా అక్కడ నుంచి తమకు సమాచారం వచ్చిందని ఆయన తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామన్నారు. సంఘటన స్థలంలో క్లూస్ టీం డాగ్స్ స్క్వాడ్‌తో వివరాలు సేకరిస్తున్నామని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి త్వరలోనే వివరాలను మీడియాకు తెలియజేస్తామని తెలిపారు. గత కొంతకాలంగా మృతుని సోదరుడితో పొలం విషయంలో అన్నదమ్ముల మధ్య వివాదం ఉన్నట్లు స్థానికుల సమాచారం. ఆ కోణంలో దర్యాప్తు చేపడుతున్నామని వెల్లడించారు.

పేకాట స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని చిరమన గ్రామ పంచాయతీ పరిధిలో పేకాట స్థావరాలపై దాడులు చేయడం జరిగిందని ఎస్ఐ సైదులు గారు పత్రికాముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు సమాచారం రావడంతో, చిరమణ గ్రామ పంచాయతీ శివారు ప్రాంతంలోని పొలాలలో పేకాటాడుతున్నటువంటి ఏడుగురిని, మారువేషంలో ఎస్ఐ సైదులు గారు వారి సిబ్బందితో కలిసి, అత్యంత చాకచక్యంతో అందరినీ ఒకేసారి పట్టుకున్నారు. ఆ పేకాట స్థావరంలో 88680 నగదు, ఐదు బైకులు, ఆరు మొబైల్ ఫోన్లు పట్టుకోవడం జరిగింది. వారి ఫోన్లను సీజ్ చేశారు. పేకాట స్థావరంలో కావలి ఎడవల్లి సంబంధించిన ఒకరు, జలదంకి గ్రామానికి చెందిన ఒకరు, సంఘం మండలానికి సంబంధించిన ముగ్గురు, హసనాపురం గ్రామానికి సంబంధించి ఒకరు, చిరమణ గ్రామానికి సంబంధించి ఒకరిని మొత్తం ఏడుగురిపైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇలా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని మరియు బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వారిని ఆయా గ్రామాల్లోని వారు మాకు సమాచారము అందిస్తే వెంటనే వారిపై కేసు నమోదు చేస్తామని, సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పొంగూరు క్లస్టర్‌కు చెందిన రైతులు 555పొగాకు బేళ్ళను వేలానికి తీసుకురాగా వీటిలో 410బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి జి రాజశేఖర్ తెలిపారు. 138 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారన్నారు. వాటిలో ఎన్ఎస్ 50, ఎన్ బి 79, ఆర్ ఆర్ 02, సిఆర్ 07ఉన్నాయన్నారు. అధిక బరువుతో ఉన్న 07బేళ్లను వేలానికి అనుమతించలేదని తెలిపారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.200, సగటు ధర రూ.247.17కాగా ఈ వేలంలో 13మంది కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలియజేశారు.



పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల వ్యాప్తంగా పశువుల దాణాను సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గురుజయంతి ఆధ్వర్యంలో టిడిపి మండలాధ్యక్షులు అరికట్ల జనార్ధన్ నాయుడు, శాఖమూరి నారాయణపాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ 50కిలోల దాణా సబ్సిడీ ద్వారా అందజేశామన్నారు. 5 లీటర్ల కన్నా ఎక్కువ పాలిచ్చే గేదెలకు ఈ దాణా పెట్టడం వల్ల పాల దిగుబడి, వెన్నశాతం పెరుగుతుందన్నారు. దానిలో ప్రధానమైన పోషక విలువలు ఉండడం వల్ల పాడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం మండలానికి 7 టన్నులు దాణాను సరఫరా చేసింది. 7 టన్నుల దాణాను ప్రతి రైతుసేవా కేంద్రం ద్వారా పశుపెంపకం దారులకు అందజేశామని పేర్కొన్నారు. రైతుసోదరులు బిపిఎల్ పత్రాలు చూపించి పొందాలన్నారు. అవసరమైన రైతులు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, ప్రభుత్వానికి రూ.555 చెల్లిస్తే 50 కిలోల బస్తా పొందవచ్చన్నారు. ఈ సదవకాశాన్ని రైతుల వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉచితంగా సుగర్ పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాల దగ్గర్లో ఉన్న గిరిజన కాలనీలో స్థానిక అపోలో క్లినిక్ ల్యాబ్ నిర్వాహకులు షేక్ సందాని ఆధ్వర్యంలో సుమారు 50 మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలను ఉచితంగా చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో బీడీ కార్మికులకు, జర్నలిస్టులకు, అసంఘటిత కార్మికులకు తమ ల్యాబ్ రాయితీతో కూడిన రక్త పరీక్షలు నిర్వహిస్తున్న సందాని గిరిజన వాసులకు ఉచితంగా రక్త పరీక్షలు చేశారు. పేదలైన కాలనీవాసులకు ఉచితంగా రక్త పరీక్షలు చేశారు. పేద తనవంతుగా సేవలు అందించాలన్న లక్ష్యంతో తమ ల్యాబ్ రాయితీతో కూడిన రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. రాయితీతో కూడిన రక్త పరీక్షలను పేదల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఉలవపాడు

శాఖా గ్రంథాలయం ఉలవపాడులో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా గురువారం విద్యార్థులతో ముందుగా నీతి కథలు, స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పించినట్లు గ్రంథ పాలకుడు డి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్టేషన్ పోటీలు నిర్వహించారు. మండుటెండల్లో కూడా పిల్లలను గ్రంథాలయానికి పంపిస్తున్న వారి తల్లిదండ్రులకు గ్రంథపాలకుడు కృతజ్ఞతలు తెలిపారు. వేసవి తాపానికి పాలపర్తి రవీంద్రబాబు పాస్టర్ పిల్లలకు స్నాక్స్ అందజేశారు. 22 మంది విద్యార్థులు హాజరుకాగా స్పోకెన్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీ యు.భాస్కర్ రాజా అందజేశారు.

ఉజ్జీవ సువార్త మహాసభలు ప్రారంభం

ప్రజాశక్తి-దుత్తలూరు



మండలంలోని తెడ్డుపాడు ఎస్‌సి కాలనీలో గురువారం మొదలైన ఉజ్జీవ సువార్త మహాసభలను మూడు రోజులు విజయవంతం చేయాలని తెలుగు బాప్టిస్ట్ చర్చి కమిటీ సభ్యులు, ప్రెసిడెంట్ బి.ఎఫ్రాతా, సెక్రటరీ టి.చిన్నబాబు. టి.వందనం పాస్టర్ ఆనందరావు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉజ్జీవ సువార్త మహాసభలు ప్రతిఏటా మే లో ఈ మహాసభలను నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి బైబిల్ సందేశం అందించడానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు, గుంటూరుకు చెందిన ఫాస్టర్లు, బ్రదర్ వై.యేసుబాబు, బ్రదర్ బెంజిమెన్, ఆనందరావు పాల్గొని బైబిల్ విశిష్టతను క్రైస్తవ సోదరులకు వివరిసార్తరని తెలిపారు. అలాగే ఈ ఉజ్జీవ సువార్త మహాసభలకు మండలంలోని పలు గ్రామాల నుంచి సుమారు 400 నుండి 500 మంది క్రైస్తవ సోదరులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. యువకులు ప్రార్థన మందిరాన్ని ప్రత్యేక విద్యుద్దీపాలతో అలంకరించారు.

సమ్మె జయప్రదం చేయాలని సదస్సు

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్

20వ తేదీ జరుగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేసేందుకు గురువారం షాదీ మంజిల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిఐటియు వసుంధర దేవి, ఎఐటియుసి మల్లె అంకయ్య, ఎ.ఐ.ఎఫ్.టియు (న్యూ) ఎల్.శ్యామల అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సదస్సుకు హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం పెట్టుబడీదారుల ప్రయోజనాల కోసం పని చేస్తుందని ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని, వీటి వల్ల కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు ఈ లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక చట్టాలు నిర్వీరమయ్యే ప్రమాదం ఉందన్నారు. 10సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక చట్టాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సమాన పనికి, సమాన వేతనం, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయకుండా విద్యుత్ రవాణా, బ్యాంకులు, ఇన్సూరెన్స్, స్టీల్‌ప్లాంట్ లాంటి ఇంకా మరి కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరి స్తుందని పరిపాలించే పాలకులు పెట్టుబడీదారుల లాభాలు చేకూర్చడమే వారు పనిగా పెట్టుకున్నారని కార్మికులను కష్టాల్లో నెడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ, కార్మిక వ్యతిరేకపాలన సాగిస్తుందన్నారు. ఈ ప్రమాదకరమైన విధానాలకు కార్మికులు ఐక్యంగా పోరాటాలు కొనసాగించి కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఉన్న చట్టాలను మార్పు చేస్తూ, కార్మికులకు ప్రమాదకరమైన చట్టాలను తీసుకొస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నాయని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా అంబానీ ఆదాని లాంటి వారికి లాభాలు చేకూర్చేందుకు ప్రయివేటీకరణ వైపు పరుగులు తీస్తున్నాయన్నారు. ఈ విధానాలను తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా 20న కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు నిచ్చాయని ఈ సమ్మెలో అన్నిరంగాల కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఇంకా ఎఐఎఫ్‌టియు న్యూ ఎల్.లక్ష్మారెడ్డి, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, ఎఐటియుసి నాయకులు రాజగోపాల్, కొప్పర్తి నాగరాజు ప్రసంగించారు. ఈ సదస్సులో సిఐటియు, ఎఐటియుసి అనుబంధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు.



వేసవి శిక్షణ శిబిరంలో చిన్నారులు

వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రభుత్వం అన్ని గ్రంథాలయాల్లో వేసవిజ్ఞాన తరగతులు నిర్వహించడం విద్యార్థులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. శిక్షణా తరగతుల 18వ రోజు స్థానిక గ్రంథాలయంలో హాజరైన విద్యార్థులకు తెలుగు ఆంగ్ల జంబ్లింగ్ పదాలు, మిస్సింగ్ లెటర్స్ రూపంలో ప్రపంచ దేశాల పేర్లు రాసే విధానంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం బాల బాలికలకు మ్యూజికల్ చైర్స్, సినిమా పాటల డాన్సులు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గంగినేని వెంకటేశ్వర్లు, ఆరికట్ల అనిల్, చంద్రా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాలకొండారెడ్డి

ప్రతి గిరిజన కాలనీలో సామాజిక భవనాన్ని నిర్మించాలి

ప్రజాశక్తి-కావలి

నిరుపేదలు జీవించే గిరిజనకాలనీలకు సామాజిక భవనాన్ని నిర్మించి కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని జిల్లా ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ముడిగండ్ల మాలకొండా రెడ్డి జిల్లా కలెక్టర్‌ను ప్రకటనలో కోరారు. ముఖ్యంగా సమాజానికి దూరంగా అభివృద్ధికి దూరంగా నివసిస్తున్న నిరుపేద గిరిజనులను జిల్లా ఐటిడిఎ ప్రాజెక్టు నూతన పి.ఒ., జిల్లా కలెక్టర్ గిరిజన కాలనీని సందర్శించి, వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపి నిధులతో ప్రతి గిరిజన కాలనీలో సామాజిక భవనాన్ని నిర్మించి, వారిని సాంఘికంగా సామాజికంగా సాంస్కృతిక అభివృద్ధి చెందడానికి ఈ సామాజిక భవనాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. దానికి నెల్లూరు ఎంపి గట్టిగా కృషి చేయాలని కోరారు. అలాగే ప్రజాప్రతినిధులు కూడా గిరిజన ప్రతినిధులను గిరిజన ప్రజానీకాన్ని గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించి, వారి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

టిడిపి మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు నాయుడు

ప్రజాశక్తి-కొడవలూరు



కొడవలూరు టిడిపి మండలాధ్యక్షుడుగా నాప వెంకటేశ్వర్లు నాయుడును ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి తనకు బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఆయన కోరారు.

గిరిజనులకు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-అనంతసాగరం



మాట్లాడుతున్న నాగులూరు వెంకటేష్

మండలంలోని గిరిజన కాలనీల్లో ఇంటింటి తిరిగి రేషన్ కార్డులు పెన్షన్లు రానివారు ఎంత మంది ఉన్నారో సర్వే చేసి గుర్తించామని, వారికి రేషన్‌కార్డులు, పెన్షన్లు అందజేయాలని సిపిఎం గిరిజన శాఖ కార్యదర్శి నాగులూరు వెంకటేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కాలనీలో చాలా మంది కొత్తగా పెళ్లి అయిన వారికి రేషన్ కార్డులు లేని, పిల్లల పేర్లు రేషన్ కార్డు లో నమోదు చేసుకొనే వారు ఉన్నారని, చల్లా గిరిజనుల్లో ఈ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అలాగే చాలా మందికి పెన్షన్లు రావడం లేదని మండల అధికారులకు సిపిఎం చేసిన సర్వే వివరాలు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ గిరిజన శాఖ సభ్యులు మస్తాన్, అంకయ్య, బాలేష్, వంశీ పాల్గొన్నారు.

ఎట్టకేలకు ట్రాన్స్‌ఫారం అందజేత

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు ఎస్‌సి కాలనీలో ఇటీవల ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి విద్యుత్ ట్రాన్స్‌ఫారం కాలిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దాంతో విద్యుత్ సరఫరా లేక పశు గ్రాసం ఎండిపోతూ ఉంది. అధికారులకు ఎన్ని దఫాలు తెలిపిన ఫలితం మాత్రం లేదు. వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజాశక్తి లో" కార్యాలయంలో లేని విద్యుత్ ఎఇ" ఫోన్ చేస్తే రైతులకు స్పందన కరువు.. అనే శీర్షిక గురువారం వెలువడింది. ఆత్మకూరు విద్యుత్ శాఖ ఎడి చిన్నస్వామి నాయక్ ఎఇని మందలించడంతో లాంగ్ లీవ్ పెట్టాడు. అనారోగ్య రీత్యా మెడికల్ లీవ్ పెట్టడం జరిగింది అన్నారు. రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అందించడంతో హర్షం వ్యక్తం చేశారు.

టిడిపి మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం



బుచ్చి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు



బుచ్చి రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్

టిడిపి మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గురువారం తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం మండల పార్టీ బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని నెల్లూరు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులను ఎంపిక చేశారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ అధ్యక్షులుగా గుత్తా శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులుగా బెజవాడ జగదీష్, గౌరవ అధ్యక్షులుగా టంగుటూరు మల్లారెడ్డిలను నియమించినట్లు ఆమె తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఎంపికైన వారు వారి శక్తి మేర పనిచేసి కార్యకర్తలను, నాయకులను కలుపుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ మండల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటివరకు మండల అధ్యక్షులుగా ఉన్నవారు నూతన నాయకులతో కలిసి సమన్వయంతో ఉంటూ పార్టీకి మంచి పేరు తేవాలని ఆమె ఆశించారు.

రైతులకు రుణాలు అందివ్వాలి



మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధిలోని కొట్టాలపల్లి సొసైటీ ద్వారా అర్హులైన రైతులందరికీ విరివిరిగా రుణాలను అందివ్వాలని జిల్లా డిసిఒ బి.గురప్ప, కావలి డివిజనల్ సహకారధికారి కె.తిరుపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ డిసిఒ, బిఎల్‌సిఒ సంఘాల పనితీరును పరిశీలించామని వారి పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. అనంతరం సంఘాల కంప్యూటరీ కరణం వేగవంతం చేయాలని పనులు సూచనలు చేశారు. గతంలో రైతులు తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లింపులు చేసుకునే విధంగా చూసుకుంటూ కొత్త రుణాలను వారికి విరివిరిగా అందించాలన్నారు. ప్రతిఒక్కరూ లక్ష్యాలను ముందుకు తీసుకునేందుకు ప్రతిరైతుకు సొసైటీ ద్వారా అందిస్తున్న రుణాలపై అవగాహన కల్పించి సొసైటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగే విధంగా సిబ్బంది విధులు నిర్వహించాలని వారు కోరారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో సిబ్బంది ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని ప్రతిఒక్కరూ మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకొని మొక్కలను పెంచాలన్నారు. అనంతరం వారు వీరి వీరిగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో స్థానిక సబ్ డివిజన్ సహకార అధికారి బి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్‌డిసిసి మేనేజర్ పి.రాజశేఖర్, సూపర్వైజర్ షేక్ మదీహా, సబ్ డివిజన్ పరిధిలోని సహకారం సంఘాల సిఇఒ పోలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



షాపుల వేలం నిర్వహిస్తున్న దృశ్యం

షాపులు వేలం

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జూన్ 16 నుంచి 25 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ ఇఒ రామకృష్ణ గురువారం రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కామాక్షి సమేతరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జూన్ 16 నుంచి మొదలవుతాయని ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి తాత్కాలిక అంగళ్లు వేలంపాట నిర్వహించినట్లు రామలింగేశ్వర స్వామి ఆలయ ఆదాయం గతం కంటే ఈ సంవత్సరం రూ.3,39,500 ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో స్థానికులు ఆలయ ప్రధాన అర్చకులు నాయకులు ఆవుల వాసు, ఆలయ చైర్మన్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



లబ్ధిదారుల సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న అధికారి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా మంజూరు కాబడిన సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన బ్యాంకు మేనేజర్ల సమక్షంలో పరిశీలించారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు పొందడానికి మండలానికి కేవలం 11 మంది లబ్ధిదారులకు మాత్రమే రుణాలు మంజూరు అవుతాయని తెలియడంతో కేవలం 62మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 48 మంది మాత్రమే ఈ మొక్కుబడిగా నిర్వహిస్తున్న పరిశీలన కార్యక్రమంకు విచ్చేశారు. ఈ ఇంటర్వ్యూలకు వెళ్తున్న పలువురు అభ్యర్థులు పత్రికాముఖంగా మాట్లాడుతూ ఆయా గ్రామాలలో నాయకుల అండదండలు మెండుగా ఉన్నటువంటి వారికే లోన్లు వస్తాయని, నామమాత్రపు ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని, పలువురు లబ్ధిదారులు పత్రికాముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్లు వెంకటేశ్వర రావు, తిలక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ కృష్ణమని ఎంపిడిఒ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పాఠ్యపుస్తకాలు పరిశీలిస్తున్న ఎంఇఒ

పాఠ్యపుస్తకాలు పరిశీలన

ప్రజాశక్తి - ఉదయగిరి

విద్యావనుల కేంద్రంకు వచ్చిన పాఠ్య పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి – 2 తోట శ్రీనివాసులు గురువారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 నుండి 10 వ తరగతి వరకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలను పరిశీలించామని 2025–26 విద్యా సంవత్సరంకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో 1నుండి 10వ తరగతి వరకు అభ్యసించే విద్యార్థుల కొరకు ప్రభుత్వం 14004 పుస్తకాలు పంపిణీ చేశారని ఈ పుస్తకాలను సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకం ద్వారా అన్ని పుస్తకాలు వచ్చిన తదుపరి పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో తప్ప ప్రయివేటు పాఠశాలలలో ఈ ఉచిత పాఠ్యపుస్తకాలు విద్యార్థుల వద్ద ఉండరాదని ప్రయివేటు పాఠశాలలలో ఈ ఉచిత పాఠ్య పుస్తకాలు విద్యార్థుల వద్ద ఉంటే విచారించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



'బుర్రా' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- ఉలవపాడు : మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ జన్మదిన వేడుకలు మండల వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం మండల కేంద్రమైన ఉలవపాడులో వైఎస్ఆర్ విగ్రహం వద్ద జన్మదిన కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం.పోతురాజు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్.ఖాదర్ బాషా, ఎంపిటిసి సభ్యులు రాధా మాధవి, వైసిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల అధ్యక్షులు ఆదాం, మండల పార్టీ సభ్యులు చేజర్ల వెంకటరామిరెడ్డి, అమ్మన బ్రోలు బ్రహ్మయ్య, రాజశేఖర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వి.ధనకోటి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నవీన్ యాదవ్, ఐటి వింగ్ అమర్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయ రామ్, హరిబాబు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఒకేరోజు 339 పనులు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

దేశం లోనూ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కేవలం 60రోజుల్లోనే 339 అభివృద్ధి పనులను ప్రారంభించడం ఒక చరిత్ర అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. గురువారం కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్స కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మేయర్ పొట్లూరి స్రవంతి, కలెక్టర్ ఆనంద్, కమిషనర్ వై ఓబులేసు నందన్, కార్పొరేటర్ అరవశాంతి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్లాస్టిక్ నియంత్రించేందుకు జన విజ్ఞాన వేదిక నాయకులు చేస్తున్న ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ సహకరించి ఆచరించాలని మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని పలు వీధులో ప్రజలకు దుకాణా యజమానులకు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు గాజుల మున్న ప్లాస్టిక్ నియంత్రించేందుకు సొంత నిధులతో గుడ్డ సంచులు జనపనార సంచులు అందిస్తూ అవగాహన కల్పించడం ఎంతో సంతోషదాయకమని వారి బృందం అందిస్తున్న ఈ అవగాహన కార్యక్రమం ప్రతిఒక్కరూ ఆచరించి మహమ్మారి ప్లాస్టిక్‌ను తరిమి కొట్టేందుకు ప్రతిఒక్కరూ సహరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జన విజ్ఞాన వేదిక చాలా మంచి పని చేస్తుందని వారిని అభినందించారు.